క్లుప్తంగా

నిధులు కేటాయించాలని వినతి

అబ్దుల్లాపూర్‌మెట్: ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆ సంఘం నాయకులు కోరారు. మేరకు వారు శుక్రవారం సర్పంచ్ చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు మాచగోని రమేశ్‌ముదిరాజ్, సంఘం నాయకులు రంగయ్య, వెంకటయ్య, యాదగిరి, సంతోష్, మహేందర్, ప్రభాకర్, సత్తయ్య, చిన్న జంగయ్య, ప్రశాంత్, సంతోశ్, మల్లేశ్, రామకృష్ణ, రమేశ్, శంకర్, ఎకం.కృష్ణ,శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్‌గా సాబేర్‌అలీ



తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎండి.సాబేర్‌అలీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరిని సమన్వయం చేసుకుంటూ పాలనను ముందుకు తీసుకువెళ్తామన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ప్రజాప్రతినిధుల ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

కమిషనర్ జ్యోతికి వీడ్కోలు



జ్యోతిని సన్మానిస్తున్న మున్సిపల్ సిబ్బంది

తుర్కయంజాల్: మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ఆర్.జ్యోతి శుక్రవారం బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెను మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరినైనా ఇబ్బంది పెడితే బాధపడవద్దని, ఇన్ని రోజుల పాటు మీ అందరితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఆమెకు వీడ్కోలు తెలిపిన వారిలో డీఈ సత్యనారాయణ, ఏఈ గుణాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి దేవానంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ హరీశ్, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు

తుర్కయంజాల్: రోడ్డు బాగు చేసుకునేందుకు కాలనీ వాసులు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య అన్నారు. కమ్మగూడలోని 22వ వార్డులో వివేకానంద చౌరస్తా నుంచి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో కౌన్సిలర్ ఐలయ్య, వేంకటేశ్వర కాలనీ, సాయినగర్, సాయిప్రియ కాలనీ, బొక్క నారా యణరెడ్డి వెంచర్, శివాజీ కాలనీవాసులు స్వచ్ఛందంగా రూ.2లక్షలు వెచ్చించి 150 ట్రిప్పుల మట్టిని పోయించారు. శుక్రవారం పనులు పూర్తి కావడంతో కౌన్సిలర్ ఐలయ్య, కాలనీ వాసులు రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్టు చేయూత

తలకొండపల్లి: నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్ చేయూత నందిస్తున్నారు. మండల పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన యాదయ్య నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. మెటీరియల్‌కు డబ్బులు లేక ఇంటి నిర్మాణం నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ట్రస్టు సభ్యులు స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక, ఇసుక, తదితర మెటీరియల్ యాదయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు హనుమాన్ ఆలయ వైస్ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, శ్రీశైలంగౌడ్, మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: పేదలను ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదుకుంటామని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌరిపల్లికి చెందిన వస్పుల మల్లేశ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాఘవేందర్‌రెడ్డి వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేయాలన్నారు. ఈమేరకు శుక్రవారం ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ, నరేందర్ గౌడ్, ఫౌండేషన్ సభ్యుడు రాఘవేందర్, భరత్‌రెడ్డి, శివ, ప్రకాశ్, అంజయ్య పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి 'నేలతల్లి' కృషి

ఫౌండేషన్ అధ్యక్షుడు చంటి

కడ్తాల్: విద్యాభివృద్ధికి నేలతల్లి ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని నేలతల్లి ఫౌండేషన్ అధ్యక్షుడు చంటి అన్నారు. శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైసిగండి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డోంట్ వేస్ట్ ఫుడ్ ఫౌండర్ మల్లేశ్వర్‌రావు, సభ్యులు రంజిత్, సిద్ధూ, సందీప్‌నాయక్, హరినాయక్, వినీల్, ఉపాధ్యాయులు శక్రునాయక్, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

కంటికి వెలుగునిచ్చేలా..

- కొనసాగుతున్న పరీక్షలు
- శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



మాడ్గుల: కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: మైసిగండిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్యశిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలను పరిశీలించారు. అనంతరం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మాడ్గుల మండలంలోని 33 పంచాయితీల అభివృద్ధికి రూ.2.37 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఎస్టీ పంచాయతీల్లో పంచాయతీ భవన నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున మంజూరు చేసినట్లు వివరించారు. మండలంలోని 7 గ్రామాలకు పల్లె దవాఖానాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జంగయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ దేవుజా, ఎంపీడీఓ రాఘవులు, వైద్యులు మోహన్, ఉపసర్పంచ్ మిద్దె రాములు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లతో పాటు, మందులను సైతం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, సర్పంచ్ తులసీరాం, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, శేఖర్‌గౌడ్, జహంగీర్‌అలీ, నరేశ్‌నాయక్, మోత్యానాయక్, వైద్య సిబ్బంది ఉన్నారు.

156 మందికి కంటి పరీక్షలు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 156 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.పరిక్షిత్, డా.మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రధనలో 141 మంది..

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధన కంటి వైద్య శిభిరంలో శుక్రవారం కంటి వైద్యులు రోగులకు కంటి పరీక్షలు చేశారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రామకృష్ణ తెలిపారు. దృష్టి లోపాలున్నవారికి కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు, కంటి తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని గుర్తించి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ కంటి ఆస్పత్రికి తరలిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఏ మల్లయ్య, మాధవి, స్వాతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అధ్యయన, ఆరాధన పారాయణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేంకటేశ్వరనామస్మరణ, సంకీర్తనలు, భజగోవిందం భజనలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా గోవిందనామ స్మరణతో మార్మోగింది. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గోపాలచార్యులు, రామాచార్యులు, పద్మనాభచార్యులు, ఉప సర్పంచ్ తిరుపతి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రవి, లక్ష్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మంచాల: గ్రామంలోని పలువురు పేద కుటుంబాలకు శుక్రవారం ఇబ్రహీంపట్నంకు చెందిన ఆల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ చర్చి నిర్వాహకులు క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ ఎలైజా, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా మారిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన నరాల జంగయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్‌కు సిఫరసు చేయగా రూ.1.5లక్షల ఎల్ఓసీ మంజూరయింది. ఈ ఎల్ఓసీని ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, నాయకులు నరాల మల్లేశ్, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

కడ్తాల్: ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో మేలు చేకూరుతుంద ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చరికొండ గ్రామానికి చెందిన నారయ్యకు రూ.24 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం ముద్విన్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, సత్యంరెడ్డి, జహంగీర్‌అలీ, నరేశ్, రాంచంద్రయ్య, సుమన్, భీష్మాచారి, సుమన్‌గౌడ్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి ప్రగతి నివేదన యాత్ర

యాచారం: ఈ నెల 22న నందివనపర్తి గ్రామం నుంచి ప్రారంభమవుతున్న ప్రగతి నివేదన పాదయాత్రను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. నందివనపర్తి గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి బహిరంగ సభ స్థల పరిశీలన, నందీశ్వరాలయంలో పూజలు, పాదయాత్ర చేపట్టే రూట్ మ్యాప్‌పై బీఆర్ఎస్ శ్రేణులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆశీస్సులు, పార్టీ సీనియర్ నాయకుల అండదండంలో పాత్రయాత్ర చేపడుతున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడమే ప్రగతి నివేదన పాదయాత్ర లక్ష్యమన్నారు. రోజు 10 నుంచి 15 కిలోమీటర్లు, 75 రోజులకు పైగా నియోజకవర్గంలో పాదయాత్ర ఉంటుందని ఆయన వివరించారు. బహిరంగ సభకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాషా, నాయకులు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజు నాయక్, రాజశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజు, జానీ పాషా, కాజు, శివ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నందివనపర్తికి ప్రత్యేక నిధులివ్వండి

మంత్రి సబితారెడ్డిని కోరిన సర్పంచ్

యాచారం: గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు రూ.50లక్షలు మంజూరు చేయాలని మంత్రి సబితారెడ్డిని నందివనపర్తి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ కోరారు. శుక్రవారం ఆమె మంత్రిని కలిసి ఫార్మాసిటీ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.50లక్షల చొప్పున పరిహారం, మీరాఖాన్‌పేటలోని హెచ్ఎండీఏ వెంచర్‌లో 121 గజాల ప్లాటు ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి తమ సమస్యలపై సానుకూలంగా స్పందించారని చెప్పారు.



సబితారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉదయశ్రీ

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోల్కంపల్లిలో ఎంపీటీసీ సభ్యురాలు చెరుకూరి మంగ, సర్పంచ్ ఆండాలుతో కలిసి ఎంపీపీ కృపేష్ నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దశల వారీగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే పల్లె ప్రగతి ద్వారా వసతులు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షరీఫ్, పీఏసీఎస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు శోభ, బాలకిషన్, శశిరేఖ, బాలమణి, మహేశ్‌గౌడ్, మనెమ్మ, యాదిరెడ్డి, ఎంపీఓ లక్పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి సారించండి

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన బేత జంగయ్యను పార్టీ మండల మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ, మండల వర్కింగ్ ప్రసిడెంట్ మోటె శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్‌కుమార్, సీనియర్ నాయకుడు సంగెం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైకుంఠధామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గానుగుమార్లతండాలోని వైకుంఠధామం వద్ద నీటి సమస్య పరిష్కారానికి బోరు వేసే పనులను జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ.. గానుగుమార్లతండా, అన్మాస్‌పల్లి, గోవిందాయిపల్లితండా, చరికొండ గ్రామాల్లోని వైకుంఠధామాల్లో బోర్లు వేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.1.75లక్షల చొప్పున జెడ్పీ నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంశమోత్యానాయక్, ఉప సర్పంచ్ శారద, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, వార్డు సభ్యులు, నాయకులు పాండు, భీమన్, శ్రీను, శంకర్, లక్ష్మణ్, శ్రీనునాయక్, హర్యా, నర్సింగ్, రాజు, జగన్ ఉన్నారు.



బోరు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

పూర్వ విద్యార్థి చేయూత

తుర్కయంజాల్: మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి దేవరకొండ ప్రసాద్ 14 కార్పెట్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిల్మా నాయక్‌కు అందజేశారు. పాఠశాలలో ఏదైనా కార్యక్రమాలు జరిగినప్పుడు విద్యార్థులు కింద కూర్చుని ఇబ్బందులు పడుతున్న విషయం గమనించి కార్పెట్‌లు అందించానని ప్రసాద్ తెలిపారు.

టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా జంగయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఇబ్రహీంపట్నం మండల నూతన కమిటీని శుక్రవారం నియమించారు. నూతన అధ్యక్షుడిగా కె.జంగయ్య, ఉపాధ్యక్షుడిగా పి.మహేశ్, కార్యదర్శి పి.సాయి, సహాయ కార్యదర్శిగా జగన్, గౌరవ అధ్యక్షుడిగా పి.జగన్, అధికార ప్రతినిధిగా పచ్చర మదారి, ప్రధాన కార్యదర్శి నరేశ్, సలహాదారుడిగా సంజీవ, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌లను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు మంద రాజు, పల్నాటి రాజు, బాబన్న, కల్యాణ్ పాల్గొన్నారు.

జీవాలను అటవీ ప్రాంతంలోకి అనుమతించాలి

జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్

యాచారం: అటవీ ప్రాంతంలో జీవాలను మేపుకునేందుకు ప్రభుత్వం అనుమతించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమీర్‌పేట మల్లేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జీఎంపీఎస్ –2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత గొర్రెల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. రెండో విడతలో అర్హులకు నగదు పంపిణీ చేస్తే వారే కొనుగోలు చేస్తారన్నారు. పశువైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి కిరణ్‌కుమార్, జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు గౌర శ్రీశైలం, ఉపాధ్యక్షుడు అచ్చెన రమేశ్, సహాయ కార్యదర్శి బర్ల మల్లేశ్‌యాదవ్, నక్క మహేందర్ యాదవ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యానికి వెళ్లి వస్తుండగా..

- అదుపుతప్పిన కారు
- దంపతులకు తీవ్ర గాయాలు

ఇబ్రహీంపట్నం రూరల్: శుభకార్యానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెంది పంది మహేశ్, చంద్రకళ దంపతులు ఎల్మినేడు గ్రామానికి వెళ్లి రాత్రి 11గంటల సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మార్గంలో రోడ్డు మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. దీంతో వీరు ప్రయాణిస్తున్న కారు తుర్కగూడ పోచారం రోడ్డు వరకు రాగానే పల్టీ కొట్టింది. ఈ ఘటనలో మహేశ్(31) తీవ్ర గాయలయ్యాయి. చంద్రకళకు చేయి పూర్తిగా చితికిపోయింది. క్షతగాత్రులకు నగరంలోని గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నట్లు సమాచారం.

ఫార్మాసిటీ రద్దు చేయించి పాదయాత్ర చేపట్టండి



మాట్లాడుతున్న రవీందర్

బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్

యాచారం: భవిష్యత్‌లో ప్రాణకోటికి ప్రమాదకరంగా మారనున్న ఫార్మాసిటీని రద్దు చేయించి బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్ర చేపడితే ప్రజలు హర్షిస్తారని బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఫార్మాసిటీని, మైనింగ్ జోన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వంచే ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నిధులు శూన్యమని విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, దళితులకు దళిత బంధు పథకం వర్తింపజేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు రాజు, నరేశ్, సంగెం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

చింతపట్ల ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ

యాచారం: విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలని చింతపట్ల ఎంపీటీసీ సభ్యురాలు తాండ్ర లక్ష్మమ్మ సూచించారు. శుక్రవారం ఆమె చింతపట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రూ.10 వేల విలువైన వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని, సమస్యలపై ప్రశ్నించేతత్వం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల నిర్వాహణపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల కొరత, వంట సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడం, విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు నిర్మించకపోవడం, పిల్లలకు సకాలంలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సక్రమంగా ఉండడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేశ్, పాఠశాల చైర్మన్ సంధ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లిక్కి అనురుద్రారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వంట పాత్రలు అందజేస్తున్న లక్ష్మమ్మ తదితరులు

పంటల సాగులో మెలకువలు తప్పనిసరి

మండల వ్యవసాయాధికారి అరుణకుమారి

ఆమనగల్లు: రైతులు పంటల సాగు సమయంలో సరైన మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారి అరుణకుమారి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి, ముర్తుజపల్లి, మండల పరిధిలోని మేడిగడ్డతండాలో శుక్రవారం అరుణకుమారి పంటలను పరిశీలించారు. చంద్రాయణపల్లి తండా, మేడిగడ్డతండాలో పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా చంద్రాయణపల్లితాండాలో రైతులు సాగుచేస్తున్న వరినాట్లను పరిశీలించారు. వరి నాటే సమయంలో కొసరులను తుంచి నాటుకోవాలని వ్యవసాయాధికారి వారికి సూచించారు. కొసరులను తుంచి నాటడంతో కాండం తొలిచే పురుగు ఉధృతి తగ్గుతుందని, కొనలపై కాండం తొలిచే పురుగుపెట్టే గుడ్లను నివారించవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డతండా సర్పంచ్ అంబర్‌సింగ్, ఆయా గ్రామాల రైతులు రాంచంద్రారెడ్డి, బాజీ, ఏఈఓ రాణి తదితరులు పాల్గొన్నారు.



వరినాట్లను పరిశీలిస్తున్న అరుణకుమారి